ఈనాడు
వనపర్తి
సోమవారం సెప్టెంబరు 30, 2024

జ్యువెల్ సిటి వారి
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గత 14 సంవత్సరాలుగా మమ్ముల్ని ఆదరిస్తున్న మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు మా కృతజ్ఞతలు.
గోల్డ్‌రేట్ 1 గ్రాము : రూ. 6850 (22 క్యారెట్స్)
సిల్వర్ 1 గ్రాము : రూ. 92/-
స్పెషల్ ఆఫర్
10 గ్రాముల గోల్డ్ ఆర్నమెంట్ కొంటే 10 గ్రాముల సిల్వర్ COIN FREE
Pure Gold హోల్‌సేల్ రేటుకే ఇవ్వబడును
సిల్వర్ ఆర్నమెంట్‌పై No Wastage, No Making
Jewel City గోల్డ్ షాపు
రాంమందిర్ చౌరస్తా, తూర్పుకమాన్ దగ్గర, మహబూబ్‌నగర్
Cell: 9849148780
ఈ ఆఫర్ తేది : 30-9-2024 నుండి తేది: 3-10-2024 వరకు ఉంటుంది.
Note: ఈ ఆఫర్ స్కీం వారికి వర్తించదు

జూరాలకు కొనసాగుతున్న వరద

ధరూరు, న్యూస్‌టుడే: జూరాల జలాశయంలోకి 72 వేల క్యూసెక్కుల వరద చేరుతోంది. 4 గేట్లు, జలవిద్యుదుత్పత్తి ద్వారా 68 వేల క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. జలాశయంలో నీటినిల్వ 9.48 టీఎంసీల మేర ఉంది. కర్ణాటకలోని ఆలమట్టి జలాశయంలోకి 28 వేల క్యూసెక్కుల వరద చేరుతోంది. దిగువకు 22 వేల క్యూసెక్కులు వదులుతున్నారు. నారాయణ్‌పూర్ జలాశయంలోకి 15 వేలు చేరుతుండగా దిగువకు 8 వేల క్యూసెక్కులు వదులుతున్నారు.

అతివల వేడుక.. ఉపాధి వీచిక

నిర్వహణ సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వ ప్రోత్సాహం ● రాజధానిలో వారం పాటు ప్రత్యేక శిక్షణ

వేడుకల నిర్వహణలో మెలకువలు వివరిస్తున్న నిథిమ్ సంస్థ ప్రతినిధి

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ గ్రామీణం

ఈ రోజుల్లో ఏ వేడుక అయినా చాలా ఘనంగా నిర్వహిస్తున్నారు. పెళ్లిళ్లు అయితే ఖర్చుకు ఏమాత్రం వెనకాడటం లేదు. భారీ వేడుకల మందిరాలను ఎంచుకుంటున్నారు. ఆహ్వాన పత్రికలు, డిజిటల్ ఆహ్వానాల తయారీ, వీడియోగ్రఫీ, ఫొటోగ్రఫీ, మేళతాళాలు, టెంట్ హౌస్, భోజనాలు, పెళ్లి కుమార్తె, పెళ్లి కొడుకుల ముస్తాబు, వేదిక అలంకరణ తదితర అనేక పనులు ఉంటాయి. ఉరుకుల పరుగుల జీవితంలో ఇవ్వన్నీ సొంతంగా చూసుకునే పరిస్థితి చాలా కుటుంబాలకు లేదు. అందుకే ఈవెంట్ మేనేజర్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలను ఆశ్రయిస్తున్నారు. అలాంటి ఈవెంట్ మేనేజర్లుగా మహిళా సంఘాల సభ్యులనూ త్వరలోనే చూడబోతున్నాం. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా కసరత్తు ప్రారంభమైంది.

విస్తృత వ్యాపార అవకాశాలు : ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి పథకం కింద వివిధ రకాల స్వయంఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందిస్తోంది. ఇందులో ఈవెంట్ మేనేజ్‌మెంట్ కూడా ఉంది. వేడుకల్లో మహిళల సందడే కాదు.. వారి పాత్రా చాలా ఉంటుంది. వేడుకల బాధ్యత వారికే అప్పగిస్తే అద్భుతంగా నిర్వహిస్తారనటంలో ఎవరికీ సందేహం లేదు. ఈ రంగంలోని విస్తృత ఉపాధి, వ్యాపార అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డీఆర్డీఏ) అధికారులు జిల్లాకు ఇద్దరి చొప్పున నుంచి 10 మంది మహిళా సంఘాల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులను ఎంపిక చేసి హైదరాబాద్‌లో శిక్షణకు పంపించారు.

ఐదు కీలకాంశాలపై అవగాహన : గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథిమ్) ఆధ్వర్యంలో వారం పాటు మహిళలకు శిక్షణ ఇస్తారు. సంస్థ ప్రతినిధులు రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆహార ఉత్పత్తుల తయారీ(క్యాటరింగ్), టెంట్‌హౌస్ సామగ్రి, వేదిక అలంకరణ, వధూవరుల ముస్తాబు, సౌండ్ సిస్టమ్ తదితరాలపై మెలకువలు నేర్పిస్తున్నారు. రోజూ కొన్ని గంటల పాటు క్షేత్రస్థాయిలో వేడుకల నిర్వహణపై రూపొందించిన వీడియోలను ప్రదర్శిస్తూ అవగాహన కల్పిస్తున్నారు.

రూ.20 లక్షల వరకు రుణం : ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు ఏర్పాటు చేసే మహిళల బృందానికి ఇందిర మహిళా శక్తి పథకంలో రూ.20 లక్షల వరకు రుణం ఇచ్చేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ముందుకు వస్తోంది. ఇప్పటికే చాలా రంగాల్లో విజయవంతంగా రాణిస్తున్న మహిళలు వేడుకల నిర్వహణలోనూ రాణించే సత్తా చాటే అవకాశముంది.

జిల్లాలోనూ శిక్షణ తరగతులు : హైదరాబాద్‌లో శిక్షణ పొందిన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు జిల్లాకు తిరిగి వచ్చాక వేడుకల నిర్వహణపై ఆసక్తి చూపే మహిళా సంఘాల సభ్యులను ఎంపిక చేసి శిక్షణ ఇస్తారు. ఇలా శిక్షణ పొందిన మహిళలను బృందంగా ఏర్పాటు చేసి వారు ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ ఏర్పాటు చేసి వ్యాపారం చేపట్టేలా ప్రోత్సహిస్తారు.


ప్రమాదం దాగుంది..

కొత్తకోట మండలం అమడబాకుల గ్రామంలోని ఊరచెరువు కట్టపై ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభాలు ఓ వైపు ఒరిగి పోయాయి. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని రైతులు, గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. స్తంభాలకు విద్యుత్తు దీపాల ఏర్పాటుకు సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. వాటిని అక్కడి నుంచి తొలగించి మరో పక్కకు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు. చెరువు కట్టపై ఏర్పాటు చేసిన స్తంభాలను పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి రాజేశ్ తెలిపారు.

- న్యూస్‌టుడే, కొత్తకోట గ్రామీణం

ప్రభుత్వం దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు

పాలమూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల్లో కేజీబీవీ, సాంఘిక సంక్షేమ శాఖ విద్యాలయాల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ పీఆర్టీయూ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని శ్రీనివాసకాలనీలో ఆయన ఇంటి వద్ద పలువురు ఉపాధ్యాయులు వినతి పత్రాలు అందజేశారు. తమకు నాలుగు నెలల నుంచి వేతనాలు రావడం లేదని ఎస్సీ సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వేతనాలు ఇవ్వాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి మీ సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని వారికి హామీనిచ్చారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీపీఆర్టీయూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

పదవీ విరమణ శుభాకాంక్షలు
విధినిర్వహణలో అంకితభావంతో పని చేసి, అందరి మన్ననలు పొంది తన వృత్తి ధర్మాన్ని అకుంఠిత దీక్ష, దక్షతలతో నిర్వర్తించి నేడు పదవీ విరమణ పొందుతున్న మా నాన్న Ch.రవిగౌడ్ గారికి మా హార్థిక శుభాకాంక్షలు.

శ్రీ Ch.రవిగౌడ్‌గారు- శ్రీమతి Ch.అమృతగారు
Jr. Asst. GHS,
Mahabubnagar
శుభాకాంక్షలతో..
కూతురు-అల్లుడు
కె.అశ్విని-కె.సత్యనారాయణగౌడ్
Police Dept
మనుమరాళ్లు:
భవిష్య, చైత్ర, శ్రీనిధి
మనుమడు: కె.విహాన్‌గౌడ్

భూ పంపిణీతో వ్యవసాయ కార్మికుల జీవనానికి భద్రత

వనపర్తిగ్రామీణం, న్యూస్‌టుడే : దేశంలోని వ్యవసాయ కార్మికులకు అన్ని పథకాల కంటే మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తే వారి జీవనానికి భద్రత ఏర్పడుతుందని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కలకొండ కాంతయ్య పేర్కొన్నారు. ఆదివారం సీసీఐ జిల్లా పార్టీ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మూడు ఎకరాల భూమి అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఏటా రూ.12 వేలు ఇస్తామని ఇప్పటి వరకు వాటి గురించి ప్రస్తావించకపోవడం దారుణమని విమర్శించారు. హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని 33 జిల్లాల వ్యవసాయ కార్మిక సంఘం మూడో మహాసభలను వనపర్తి జిల్లాలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రయ్య, అబ్రహం, నాయకులు శ్రీరామ్, రమేశ్ గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పల్లెపోరులో కదలిక

కొత్తకోట, న్యూస్‌టుడే : పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా సిద్ధం చేయడంతో గ్రామాల్లో రాజకీయ హడావుడి మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీలైనంత త్వరగా ఎన్నికలు జరిపిస్తామని ఆగస్టులో ప్రకటించడం, ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను పూర్తి చేసింది. ఈ నెల 18న ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించిన ఈసీ తాజాగా తుది జాబితాను వార్డుల వారీగా ప్రకటించింది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎవరికి వారు సన్నద్ధమవుతూ మద్దతుదారులను కూడగట్టే ప్రయత్నంలో ఉన్నారు.

ఉమ్మడి జిల్లాలో 1,700 పంచాయతీలు

ఉమ్మడి జిల్లాలో 1,700 గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా వెలువడింది. సర్పంచుల పాలన ముగియడంతో ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. స్థానిక సంస్థలైన మండల పరిషత్, జిల్లా పరిషత్‌ల పదవి కాలం కూడా ముగిసింది. జనవరిలో పురపాలక గడువు ముగియనుంది. ఈ క్రమంలో ఒక్కొక్కటిగా ఎన్నికలు నిర్వహించడమే మేలని ప్రభుత్వం భావిస్తున్న క్రమంలో ఆశావహులు ఎదురు చూస్తున్నారు. రెండు పర్యాయాలు ఒకే రిజర్వేషన్ విధానం ఉండేలా గత ఎన్నికల్లోనే నూతన పంచాయతీ రాజ్ చట్టాన్ని అప్పటి ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇప్పుడున్న రిజర్వేషన్ల ప్రకారం ఎవరెవరు పోటీ చేస్తున్నారో స్పష్టత తెచ్చేందుకు ఓటర్ల చుట్టూ ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు తిరుగుతున్నారు. వారిని తమవైపు తిప్పుకొనే ప్రయత్నాలు ప్రారంభించారు.

రిజర్వేషన్లపై సందిగ్ధం

రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో పాత విధానాన్నే కొనసాగిస్తారా..? లేక మార్పులు చేస్తారా? అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ఒక వేళ వీటిని మారిస్తే రిజర్వేషన్లు ఎలా ఉంటాయన్న ఆసక్తి నెలకొంది. కొత్త ఓటర్ల జాబితా ప్రకారం వార్డుల వారీగా ఆయా కులాల సంఖ్యలో మార్పులు చోటు చేసుకోవడంతో రిజర్వేషన్లలో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉన్నట్లు పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇందు కోసం చట్టంలో మార్పులు చేస్తారా? లేదా? అనేది ప్రభుత్వం ప్రకటించాల్సి ఉంది.

జిల్లా	గ్రామ పంచాయతీలు	వార్డులు	ఓటర్లు
మహబూబ్‌నగర్	441	3863	5,16,183
నాగర్‌కర్నూల్	464	4,140	6,46,407
నారాయణపేట	280	2,544	4,03,748
వనపర్తి	260	2,366	3,67,521
జోగులాంబ గద్వాల	255	2,390	3,88,195

ఎన్నికలకు ఏర్పాట్లు అప్పుడే

గత ఏడాది డిసెంబరులోనే సర్పంచి ఎన్నికలకు రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులు, సిబ్బందిని నియమించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. లోక్‌సభ ఎన్నికలు రావడంతో ఆ ప్రక్రియ నిలిచి పోయింది. బ్యాలెట్ ద్వారా జరిగే ఈ ఎన్నికలో 200 మంది ఓటర్లకు ప్రిసైడింగ్ అధికారితో పాటు పోలింగ్ అధికారి ఉంటారు.

- ప్రతి 200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేశారు. 201 నుంచి 400 మంది ఓటర్లకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ అధికారులు ఉంటారు. 401 నుంచి 600 మంది వరకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉంటారు.
- 650 మంది ఓటర్ల కంటే ఎక్కువ ఉంటే అదనపు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. ఇందుకు అవసరమైన సిబ్బందిని ఎవరిని నియమించాలన్న ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు

శ్రీ ఉప్పులూరి శ్రీకాంత్‌శర్మ-శ్రీమతి ఉప్పులూరి రుక్మిణీదేవి
M.Sc., B.Ed.
G.H.M. ZPHS, రేవల్లి
Govt. Teacher
35 సం॥లు ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి, ఎందరో విద్యార్థులను, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది మా ఉన్నతికై శ్రమించిన మా నాన్నగారు శ్రీ V.శ్రీకాంత్‌శర్మ గారు నేడు పదవీవిరమణ చేయువేళ వారికి మా హార్దిక శుభాకాంక్షలు.
మరియు రేపు జన్మదినోత్సవం సందర్భంగా నాన్నకు జన్మదిన శుభాకాంక్షలు
తల్లిదండ్రులు:
కీ॥శే॥ శ్రీమతి ఉప్పులూరి ఇందిరమ్మ-శ్రీ ఉప్పులూరి ఉమామహేశ్వరరావు
కుమారులు-కోడళ్లు : V. చంద్రకిరణ్ - శ్రీమతి డా॥ V. కావ్యశ్రీ
V.సూర్యతేజ
బంధుమిత్రులు మరియు శ్రేయోభిలాషులు

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

ఉమాశంకర్

పెబ్బేరు, న్యూస్‌టుడే: రంగారెడ్డి జిల్లాలో అక్టోబర్ 9 నుంచి 11 వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లికి చెందిన క్రీడాకారుడు ఉమాశంకర్ ఎంపికయ్యాడని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రవినాయక్ తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఆదివారం సీనియర్ బాలుర విభాగం నుంచి హ్యాండ్‌బాల్ ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఎంపికలో 300 మంది క్రీడాకారులు పాల్గొనగా.. 16 మంది రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైనట్లు చెప్పారు. వీరిలో ఉమాశంకర్ ఉన్నట్లు ఆయన వివరించారు.

SDM COLLEGE OF LAW
Plot No.39-34 & 39-35, Peerlagutta, Wanaparthy, Wanaparthy 'Dist'
Affiliated to palamuru university Approved by Bar council of India
Proceedings by TGCHE, Recognised by Govt.of.Telangana.
Contact No: 9989378085, 9502439070
ADMISSION NOTIFICATION FOR (CATEGORY-B) MANAGEMENT SEATS
Applications are invited from candidates who have qualified or not qualified in TGLAWCET-2024. for 3 years LLB Course (24 Seats) and 5 years B.A.LL.B Course (12 seats) under category-B management .
Interested candidates who is having qualifications in degree or intermediate may be visit for admission to the college on or before 03-10-2024
Fee reimbursement is not eligible for management admissions.

ఏకాదశ దినకర్మ

మంచితనానికి మారుపేరుగా నిలిచి, అందరికీ అనురాగం, ఆప్యాయతలు పంచి, ఆదర్శమూర్తిగా నిలిచిన మీ మరణం మాకు తీరని లోటు.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో...
భర్త: ఇల్లూరు వెంకటస్వామి
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు
కీ॥శే॥ శ్రీమతి ఇల్లూరు సరోజనమ్మ గారు
మరణం: 20-09-2024
పెబ్బేరు, వనపర్తి జిల్లా
కార్యస్థలం తేది 30-09-2024, సోమవారం రోజున ఉ॥ 11 గం॥లకు పల్లెర్ల ప్రభాకర్‌శెట్టి (కల్వరాల) గారి స్వగృహము పెబ్బేరు, వనపర్తి జిల్లా నందు ఏకాదశ దినకర్మ కార్యక్రమం జరుగును. కావున బంధుమిత్రులు విచ్చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చగలరని మనవి. సెల్: 9440584533

నేతన్నల స్వయం సమృద్ధికి చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రామలింగేశ్వర్ కామ్లే

ఆత్మకూరు, న్యూస్‌టుడే : చేనేత కార్మికల స్వయం సమృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని స్వకుళసాలి సమాజం రాష్ట్ర అధ్యక్షుడు రామలింగేశ్వర్ కామ్లే పేర్కొన్నారు. ఆత్మకూరు నేతాజీనగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చేనేత సహకార సంఘాల రుణాలు మాఫీ చేయడంతో పాటు నేత కార్మికులు ఉన్న ప్రతి జిల్లాలో క్లస్టర్లు ఏర్పాటు చేసి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. నేత పని వచ్చే ప్రతి కార్మికుడికి సభ్యత్వం కల్పించడంతో పాటు సంఘాల ద్వారా వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత, సామూహిక బీమా సౌకర్యం కల్పించి, ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలన్నారు. చేనేత వృత్తిపై ఆధారపడిన అన్ని ఉప కులాలకు హైదరాబాద్‌లో సామూహిక భవనాల నిర్మాణానికి నిధులు సమకూర్చాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్ వైద్యన్, ఉపాధ్యక్షుడు తుకారాం సూరే, కోశాధికారి విఠల్‌రావు సూపె, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు సీమా, రమాదేవి, స్థానిక అధ్యక్షుడు జిందె దశరథ్‌రావు, సమాజ నాయకులు విష్ణురాం, అనంతరాం, శ్రీనివాస్‌రావు, విశ్వనాథ్, జిందె మురళి తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. ఇద్దరు రైతుల దుర్మరణం

మృతిచెందిన ఏదుల జంగయ్య.. ఘటనా స్థలంలో బోల్తాపడిన ట్రాక్టర్

జడ్చర్ల, న్యూస్‌టుడే : విద్యుత్తు స్తంభాలను తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరు రైతులు దుర్మరణం పాలైన విషాద ఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో చోటు చేసుకుంది. తమ పొలాల్లో కొత్త విద్యుత్తు లైన్ ఏర్పాటు చేసేందుకు విద్యుత్తు శాఖకు డీడీలు చెల్లించిన జడ్చర్ల మండలం చిన్నఆదిరాలకు చెందిన ముగ్గురు రైతులు తమకు మంజూరైన స్తంభాలను ఆదివారం ట్రాక్టర్‌లో గ్రామానికి తరలిస్తున్నారు. స్తంభాలు ఉన్న ట్రాక్టర్ ట్రాలీలో రైతులు పి.జంగయ్య(60), ఏదుల జంగయ్య(52) కూర్చున్నారు. జాతీయ రహదారి-167పై జడ్చర్ల పట్టణం దాటి గంగాపూర్‌లోని పత్తి మార్కెట్ యార్డు సమీపంలో డ్రైవర్ అతివేగంగా నడపడంతో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. అందులోని స్తంభాలు పి.జంగయ్య మీద పడటంతో అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్ర గాయాలపాలైన మరో రైతు ఏదుల జంగయ్యను మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఆయన చికిత్స పొందుతూ మృతిచెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. విద్యుత్తు శాఖ ఏడీ శ్రీనివాసులుని 'న్యూస్‌టుడే' సంప్రదించగా స్తంభాల తరలింపు బాధ్యత గుత్తేదారుదేనని, రైతులే ఒత్తిడి తెచ్చి తీసుకెళ్లారని గుత్తేదారు తమకు వివరణ ఇచ్చారని, దీనిపై విచారణ చేపడతామని పేర్కొన్నారు. విద్యుత్తు శాఖ నిర్లక్ష్యంతోనే రైతులు స్తంభాలు తరలిస్తూ ప్రమాదానికి గురై మృతిచెందారని, బాధ్యులపై చర్యలు తీసుకుని బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించాలని భారాస నాయకులు యాదయ్య, హఫీజ్, నాగరాజు, శ్రీను, రవి గ్రామస్థులు డిమాండ్ చేశారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
విధి నిర్వహణలో పంచాయితీరాజ్‌శాఖ నందు 42 సం॥ల పాటు వివిధ హోదాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి తన వృత్తి ధర్మాన్ని అకుంఠిత దీక్ష దక్షతలతో కొనసాగించి, పై అధికారుల ప్రశంసలు అందుకుని, మా కుటుంబ ఉన్నతితో పాటు ఆధ్యాత్మిక-సామాజిక సేవా కార్యక్రమాలను సమపాళ్ళలో సమర్థవంతంగా నిర్వహించి శ్రమించిన మా నాన్న శ్రీ డి.పండరినాథ్, డివిజనల్ పంచాయితీ అధికారిగా ఈ రోజు ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా వారికివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

కూతురు-అల్లుడు
మనుమరాలు
శ్రీమతి &శ్రీ డి.పండరినాథ్-సరళాదేవి
DLPO మహబూబ్‌నగర్
సెల్: 9391057230
శ్రీమతి&శ్రీ సాయిశ్రీ-వెంకటగిరి వట్లం చి॥ధ్రితి

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

గత 35 సంవత్సరాలుగా రవాణా శాఖలో కండక్టర్‌గా విశిష్ట సేవలందించి తోటివారికి మార్గదర్శిగా నిలిచి నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న శ్రీ మాకం నర్సింహా కండక్టర్ గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఉద్యోగ విరమణ అనంతరం జీవితం ఆనందదాయకంగా సాగిపోవాలని ఆకాంక్షిస్తూ...
శ్రీ మాకం నర్సింహా-శ్రీమతి మాకం లక్ష్మి
కండక్టర్ TGRTC, జోగుళాంబ గద్వాల
చెల్లెలు-బావ
కొంకతి సుజాత- కొంకతి వేంకటేశ్వర్లు
కూతురు-అల్లుడు
కొంకతి నివేదిత- కొంకతి రాకేష్
మనుమరాలు : కొంకతి తార
SEVEN HILLS PRINTERS
Offset Printing & Designing,
Musheerabad, Hyderabad. Cell: 8106589747

(c) eenadu

జల సోయగాలు.. కిలకిలా రావాలు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలో నిర్మిస్తున్న ఉదండాపూర్ జలాశయ ప్రాంతంలో కనిపించిన దృశ్యమిది. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలాశయంలోకి వరదనీరు వచ్చి చేరుతోంది. నీటి వసతి ఉండి, కావాల్సినంత ఆహారం లభిస్తుండటంతో పలు రకాల పక్షులు జంటలుగా టిక్కడి చెట్లపై గూళ్లు కట్టుకుంటున్నాయి. గుడ్లు పెట్టి, పిల్లలను పొదిగి పెంచి పెద్ద చేస్తున్నాయి. పక్షుల రాకతో ఆ ప్రాంతం సందడిగా మారి, ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేస్తుంది.

- ఈనాడు, మహబూబ్‌నగర్

88 పరుగులతో పాలమూరు జట్టు ఘన విజయం

విజయం సాధించిన ఉమ్మడి జిల్లా జట్టుతో ఎండీసీఏ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ తదితరులు

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే: హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అండర్-19 రాష్ట్ర స్థాయి టోర్నీలో ఉమ్మడి జిల్లా జట్టు నల్గొండ జట్టుపై 88 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సెమీస్‌కు అర్హత సాధించింది. ఆదివారం హన్మకొండలో నల్గొండతో జరిగిన రెండో వన్డేలో మొదట బ్యాటింగ్ ఎంచుకున్న జిల్లా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. అబ్దుల్ రాఫె 71 (134 బంతుల్లో 4×6, 6×2)తో అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. అంకిత్ రాయ్ 23, షాదాబ్ అహ్మద్ 22, అభిలాష్ 16, నగేశ్ 14 పరుగులు చేశారు. అనంతరం నల్గొండ జట్టు 32 ఓవర్లలో 98 పరుగులకు ఆలౌట్ అయింది. జిల్లా జట్టు నుంచి షాదాబ్ 3, కనిష్క్ 3, ముఖీత్ 2, శశాంక్ 2 వికెట్లు తీశారు. సెమీస్‌కు చేరిన జిల్లా జట్టు క్రికెటర్లను ఎండీసీఏ ప్రధాన కార్యదర్శి ఎం.రాజశేఖర్, శిక్షకుడు అబ్దుల్లా అభినందించారు.

పుణ్యస్నానాలు చేసేదెలా?

అలంపూర్ పుష్కర ఘాట్‌లో సమస్యలు



అలంపూర్ పుష్కర్‌ఘాట్‌లో ఇదీ పరిస్థితి

అలంపూర్, న్యూస్‌టుడే: కోటి లింగాలకు నిలయం, ప్రపంచంలో ఎక్కడాలేని నవబ్రహ్మ ఆలయాలు, రాష్ట్రంలో ఏకైక శక్తి పీఠం.. ఇన్ని ప్రత్యేకతలున్న అలంపూర్ ఆలయాలకు వివిధ రాష్ట్రాల నుంచే కాక విదేశాల నుంచీ భక్తులు, పర్యాటకులు వస్తుంటారు. ఆలయాల సమీపంలోని పవిత్రమైన తుంగభద్ర నది పుష్కర ఘాట్‌లో పుణ్యస్నానాలు ఆచరించి బాలబ్రహ్మేశ్వర స్వామి, జోగులాంబ అమ్మ వారిని దర్శనం చేసుకోవడం సంప్రదాయం. కానీ పుష్కర్‌ఘాట్ ప్రదేశం మాత్ర దుర్భరంగా ఉంది. కొంత మంది కర్మలు, తద్దినాలు, పిండ ప్రదానం, తదితర కార్యక్రమాలు చేస్తున్నారు. అనంతరం అక్కడే పాత దుస్తులు, పిండి పదార్థాలు, నవధాన్యాలు, లోదుస్తులు వదిలేస్తున్నారు. దీంతో ఘాట్ వెళ్లలేనంత దుర్భరంగా పరిస్థితి తయారైంది. దీంతో కొంత మంది భక్తులు స్నానం చేయకనే వెళ్లిపోతున్నారు.

పుష్కర్‌ఘాట్‌పై పిండప్రదానాలు

ప్రత్యేక ప్రదేశం ఏర్పాటు చేయాలి

కర్మలు చేసేందుకు ప్రత్యేక ప్రదేశం ఏర్పాటు చేయాలి. లేదంటే కనీసం పుష్కర్ ఘాట్‌లో ఒక వైపు ప్రత్యేక షెడ్ ఏర్పాటు చేయాలి. అక్కడి వరకు తడకలు లేదా ఇటుకతో అడ్డుగా నిర్మిస్తే మిగిలిన పుష్కర్‌ఘాట్ అయినా కాస్త శుభ్రంగా ఉంటుంది. ఇలా లేకపోవడంతో ఘాట్‌పై పురోహితులు ఎక్కడపడితే అక్కడ కార్యక్రమాలు నిర్వహిస్తూ పరిశుభ్రత లేకుండా చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు. మహాలయ పక్షంలో పితృదేవతలకు తర్పణ కార్యక్రమాలు ఎక్కువగా కొనసాగుతాయి. ఈ నేపథ్యంలో పుష్కర్‌ఘాట్ మరింత దుర్భరంగా తయారయ్యే అవకాశముంటుందని భక్తులు వాపోతున్నారు.

కలెక్టర్ ఆదేశించినా..

ఆగస్టు 8వ తేదీన అలంపూర్ ఆలయాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. పరిసరాలను శుభ్రపరిచి, వ్యర్థ పదార్థాలను తొలగించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని పుర కమిషనర్ సరస్వతిని ఆదేశించారు. పుర సిబ్బంది స్వచ్ఛత పేరుతో శుభ్రం చేస్తున్నట్లు ఫొటోలు పెడుతున్నారు తప్ప ఘాట్‌లో ఎక్కడి చెత్త అక్కడే ఉంటోంది. పాత దుస్తులు అలాగే ఉన్నాయి. చాలా మేరకు అపరిశుభ్రంగానే కనిపిస్తోంది. వచ్చే నెల 3వ తేదీ నుంచి దసరా నవరాత్రులు ప్రారంభం కాబోతున్నాయి. పుణ్యస్నానాలు చేసేందుకు జోగులాంబ మాల ధరించిన భక్తులు సైతం ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

ఆలయ పాలకులదే బాధ్యత

విషయం పుర కమిషనర్ సరస్వతి దృష్టికి తీసుకెళ్లగా ఆలయ పరిసరాలు, పుష్కర్‌ఘాట్ పరిధిలో గతంలో శుభ్రం చేయించాం. పుష్కర్‌ఘాట్‌లో రోజూ శుభ్రం చేయాల్సి ఉంటుంది. ఇది మాకు సాధ్యం కాదు. సిబ్బంది కొరత ఉంది. ఆ విషయం ఆలయం వారే చూసుకోవాల్సి ఉంటుందని ఆమె వివరించారు.

ఏర్పాటు చేస్తాం

కర్మలు చేసేందుకు తప్పని సరిగా ప్రత్యేక ప్రదేశం ఏర్పాటు చేస్తాం. పుణ్యస్నానాలు చేసేందుకు వచ్చే భక్తులకు ఇది కాస్త ఇబ్బందిగానే ఉంటుంది. పుష్కర్‌ఘాట్‌లో పిండ ప్రదానాలు, కర్మలు చేయకూడదని చెబుతున్నాం. బయటి పురోహితులు ఇలా చేస్తున్నారు. తప్పని సరిగా జాగ్రత్తలు తీసుకుంటాం.

-పురేందర్, ఈవో, అలంపూర్ దేవాలయం

సమాజాన్ని కదిలించేదే కవిత్వం

'రాత్రి సింఫని' పుస్తక రచయిత డా.బాణాల శ్రీనివాసరావు దంపతులకు పాలమూరు సాహితి-23 ఏడాది పురస్కారాన్ని అందజేసి సన్మానిస్తున్న సాహితీ ప్రముఖులు

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: సమాజ శ్రేయస్సును కాంక్షించి కవిత్వం రాయాలని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అన్నారు. పాలమూరు సాహితి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పట్టణం మెట్టుగడ్డలోని కాళోజీ హాల్‌లో ఆదివారం పాలమూరు సాహితి-2023 రాష్ట్ర స్థాయి అవార్డు ప్రదానోత్సవం, హరితస్వప్నం పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కవులకు నిలయం పాలమూరు జిల్లా అని, తెలుగు సాహిత్యరంగంలో గొప్పగా కృషి చేశారని కొనియాడారు. 2023 ఏడాదికి గాను ప్రముఖ కవి డా. బాణాల శ్రీనివాసరావు రచించిన 'రాత్రి సింఫని' కవితా సంపుటానికి అవార్డు దక్కటం కవికి దక్కిన గౌరవమన్నారు. సభాధ్యక్షుడు వి.మనోహర్‌రెడ్డి, విశిష్ట అతిథి కె.లక్ష్మణ్‌గౌడ్, పాలమూరు సాహితి అధ్యక్షుడు డా.భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో నిత్యం సాహితీ సేద్యం చేస్తున్న పాలమూరు సాహితి సంస్థ కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం పాలమూరు సాహితి-23 పురస్కారాన్ని డా.బాణాల శ్రీనివాసరావుకు అందజేశారు. శాలువా, జ్ఞాపికతో పాటు రూ.5,116ల నగదును అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పలువురు కవులు, రచయితలు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

అచ్చంపేట, న్యూస్‌టుడే : వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును అక్టోబరు 7వ తేదీ వరకు పొడిగించారని డీఈవో గోవిందరాజులు తెలిపారు. ప్రభుత్వ, గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదో తరగతి విద్యార్థులు దరఖాస్తుకు అర్హులని చెప్పారు. ప్రవేశ పరీక్షలో కనబరచిన ప్రతిభ, రిజర్వేషన్ల ఆధారంగా సీట్లు కేటాయిస్తారన్నారు.

నాస్ మాదిరి పరీక్ష నేడు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 78,545 మంది విద్యార్థుల హాజరు

పరీక్షకు సిద్ధం అవుతున్న కొండనాగుల జడ్పీ పాఠశాల విద్యార్థులు

అచ్చంపేట, బిజినేపల్లి, న్యూస్‌టుడే : పాఠశాలల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించేందుకు ఎన్‌సీఈఆర్టీ ఆధ్వర్యంలో మూడేళ్లకోసారి నిర్వహించే జాతీయ సాధన సర్వే (నాస్)కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగానే 3, 6, 9వ తరగతుల విద్యార్థులకు సోమవారం రెండో మాదిరి పరీక్షను నిర్వహించనుంది. దీని కోసం నెల రోజులుగా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 78,545 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. అయితే నవంబరు 19న ప్రధాన పరీక్ష ఉంటుంది.

ఇవీ పాఠశాలలు

ప్రభుత్వ, స్థానిక సంస్థలు, కేజీబీవీ, ఆదర్శ, గురుకుల పాఠశాలల్లో 3, 6, 9వ తరగతుల విద్యార్థులకు పరీక్ష ఉంటుంది. మూడో తరగతి విద్యార్థులకు భాష (తెలుగు లేదా ఆంగ్లం), గణితం, పరిసరాల విజ్ఞానంపై పరీక్ష నిర్వహిస్తారు. 6, 9వ తరగతుల విద్యార్థులు భాష (తెలుగు లేదా ఆంగ్లం), గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రాల్లో పరీక్ష రాస్తారు. ఈ మాదిరి పరీక్షలకు ప్రశ్న పత్రాలను ఎస్‌సీఈఆర్టీ ఆధ్వర్యంలో తయారు చేసి డీఈవోలకు అందజేస్తారు. జిల్లాస్థాయిలో ఉమ్మడి పరీక్షల బోర్డు (డీసీఈబీ) ఆధ్వర్యంలో ఎంఈవోల ద్వారా పాఠశాలలకు అందజేస్తారు.

వివరాలు ఇలా...

జిల్లా	3వ	6వ	9వ
జోగులాంబ గద్వాల	6,166	5,272	6,248
మహబూబ్‌నగర్	5,724	4,584	7,533
నాగర్‌కర్నూల్	5,157	4,478	6,427
నారాయణపేట	5,082	4,471	5,917
వనపర్తి	3,748	3,170	4,568

విద్యార్థులు

సామర్థ్యాలను అంచనా వేస్తాం...

రెండో మాదిరి పరీక్ష కోసం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చాం. పరీక్ష అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేస్తాం. ప్రధాన పరీక్షకు ముందు మరో మాదిరి పరీక్ష నిర్వహిస్తాం.

- గోవిందరాజులు, డీఈవో, నాగర్‌కర్నూల్

2 నుంచి బాపుబాటలో సత్యశోధన పాదయాత్ర

గోడపత్రిక ఆవిష్కరించిన డా.కె.వి.రమణాచారి, చిత్రంలో బడేసాబ్, శివార్చక విజయకుమార్, గంటా మనోహర్‌రెడ్డి, అబ్దుల్ రజాక్ తదితరులు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ ఆధ్వర్యంలో పిల్లల భవిత కోసం విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి డా. శివార్చక విజయకుమార్ సారథ్యంలో చేపట్టే 'బాపుబాటలో.. సత్యశోధన పాదయాత్ర' ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 100 రోజుల పాటు కొనసాగనుంది. అక్టోబరు 2న జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లోని జోగులాంబ దేవాలయం నుంచి మొదలయ్యే ఈ పాదయాత్ర 2025 జనవరి 12న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలోని ఉమామహేశ్వర దేవాలయంలో ముగియనుంది. ఆదివారం హైదరాబాద్ నగరం రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో పాదయాత్ర గోడపత్రికను ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ మార్గంలో నడవటమే కాదు.. పది మందికి మార్గదర్శకంగా ఉండాలని విజయకుమార్ 67వ ఏట పాదయాత్రకు సంకల్పించడం గొప్ప విషయమన్నారు. ఆయనతో కలిసి రోజుకు కనీసం ఒకటి, రెండు కిలోమీటర్లు పిల్లలు నడవాలని సూచించారు. విజయకుమార్ మాట్లాడుతూ.. గాంధీజీ ఆలోచనలు, ఆశయాలు, జీవన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో పాదయాత్ర చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు గంటా మనోహర్‌రెడ్డి, పి.బడేసాబ్, ప్రభాకర్‌రెడ్డి, అబ్దుల్ రజాక్, పూర్ణచందర్ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు వెళ్లి చెరువులో పడి వ్యక్తి మృతి

నర్సింహులు(పాత చిత్రం)

బాలానగర్, న్యూస్‌టుడే: చిన్నమ్మ అంత్యక్రియలకు వెళ్లి చెరువులో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన బంటు నర్సింహులు(40) చిన్నమ్మ అంజమ్మ మృతి చెందడంతో ఆమె అంత్యక్రియలకు వెళ్లాడు. పక్కనే ఉన్న చెరువులో ఈత కొట్టడానికి వెళ్లి నీటిలో మునిగిపోవడంతో గమనించిన గ్రామస్థులు మృతదేహాన్ని బయటకు తీశారు. నోట్లో నురగులు రావడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు భార్యలు, పిల్లలు ఉన్నారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

కర్ణాటక మంత్రి బోసురాజుకు వినతి పత్రం అందచేస్తున్న గడినాడ కన్నడ సంఘం అధ్యక్షుడు నిజాముద్దీన్

కృష్ణా, న్యూస్‌టుడే : గడినాడ కన్నడ ప్రాంతంలో చదువుకున్న విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కుల, ఆదాయ ధ్రువ పత్రాలను పరిగణించి, వసతి గృహాలలో ప్రవేశం కల్పించాలని గడినాడ కన్నడ సంఘం అధ్యక్షుడు నిజాముద్దీన్ (కృష్ణా మండలం ఎంఈవో) గౌరవ అధ్యక్షుడు రామలింగం కోరారు. ఈ మేరకు కర్ణాటక మంత్రి బోసురాజును ఆదివారం రాయచూరు సమీపంలోని మాన్విలో కలిసి వినతి పత్రం అందజేశారు. గడినాడ కన్నడ ప్రాంతాలైన కృష్ణా మండలంలోని కొన్ని గ్రామాలు, గద్వాల, నారాయణపేట జిల్లాలోని సరిహద్దు కన్నడ పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ప్రభుత్వంతో చర్చిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణం, సంఘం నాయకులు పాల్గొన్నారు.

కంది పోయింది!

ఎండిన కంది పంటను ట్రాక్టర్‌తో తొలగిస్తున్న రైతులు

కొత్తకోట గ్రామీణం, దేవరకద్ర గ్రామీణం, న్యూస్‌టుడే : ఇటీవల కురిసిన భారీ వర్షాలు కొన్ని పంటలకు మేలు చేశాయి. కొన్నింటిని దెబ్బతీశాయి. వాటిని రక్షించుకునేందుకు రైతులు ప్రయత్నం చేసి ఫలితం లేకపోవడంతో చేతులారా తొలగిస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం ఉంద్యాలకు చెందిన దాసు, మల్లేశ్, రాజు 20 ఎకరాల్లో పత్తి, కంది సాగు చేశారు. అధిక వర్షాలకు వేరుకుళ్లతో సుమారు అయిదున్నర ఎకరాల్లో కంది పంట పూర్తిగా ఎండిపోయింది. ఆదివారం వారు ట్రాక్టర్ సాయంతో పంటను తొలగించారు. రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

బిజినేపల్లి, న్యూస్‌టుడే : బాధితుడి నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసిన కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసినట్లు సీఐ కనకయ్య తెలిపారు. బిజినేపల్లి ఠాణాలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ వినోద్‌రెడ్డి ఈ నెల 26న గంగారం గ్రామానికి చెందిన యువకుడు సురేశ్ నుంచి రూ. 2వేలు వసూలు చేసినట్లు 27న ఫిర్యాదు అందింది. విచారణలో తేలడంతో సీఐ కనకయ్య కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. విధుల్లో అలసత్వం, అక్రమ వసూళ్లకు పాల్పడిన పోలీసు సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

సురక్షితంగా బయటపడిన కూలీలు

గార్లదిన్నె, కొత్తకోట గ్రామీణం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలోని తలగాసిపల్లి సమీపంలో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో 30 మంది కూలీలు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. కూలీలతో వెళ్తున్న వాహనాన్ని డ్రైవరు నరేశ్ చాకచక్యంగా నడిపి పెద్ద ప్రమాదం నుంచి తప్పించారు. తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలెం, కొత్తకోట పట్టణానికి చెందిన దాదాపు 30 మంది వలస కూలీలు జీవనోపాధి కోసం బెంగళూరుకు వెళ్లారు. అక్కడ పనులు ముగిశాక స్వగ్రామాలకు ఐచర్ వాహనంలో బయలుదేరారు. గార్లదిన్నె సమీపంలోని తలగాసిపల్లి వద్దకు రాగానే ఏవీఎం ట్రావెల్స్‌కు చెందిన బస్సు బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్తూ రహదారిపై ఉన్న వేగనిరోధకాలను గమనించకుండా డ్రైవర్ వేగంగా నడిపాడు. ఈఘటనతో ముందు వెళ్తున్న ఐచర్ వాహనాన్ని ఢీకొంది. అందులో ప్రయాణిస్తున్న కూలీలు గౌతమ్‌కుమార్, జ్యోతి, లక్ష్మి, శివమ్మ, ఆంజనేయులు, రాములు, మునెమ్మ, జయమ్మ, అనూష సత్యమ్మ, బస్సు క్లీనర్ ఉమందా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స కోసం 108 వాహనంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం వారు స్వగ్రామాలకు వెళ్లిపోయారని గార్లదిన్నె ఎస్సై గౌస్‌బాషా తెలిపారు. క్షతగాత్రుల్లో బస్సు క్లీనర్ ఉమందా, వలస కూలీలు గౌతమ్‌కుమార్, జ్యోతి తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో జ్యోతి, గౌతమ్‌కుమార్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదంపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో బస్సు డ్రైవరుపై కేసు నమోదు చేశారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో గ్రామస్థులు, బంధువులు ఊపిరిపీల్చుకున్నారు.

ఎంవీఎస్ డిగ్రీ కళాశాలతో పాలమూరుకు వన్నె : యెన్నం

ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

పాలమూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఎంవీఎస్ డిగ్రీ కళాశాల పాలమూరుకు వన్నె తెచ్చిందని, అందులో 1965 నుంచి చదువుకున్న విద్యార్థులెందరో ఉన్నత హోదాల్లో స్థిరపడ్డారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణం క్రిస్టియన్‌పల్లిలోని ఎంవీఎస్ కళాశాల సమావేశ మందిరంలో ఆదివారం పూర్వ విద్యార్థుల నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. డిగ్రీ కళాశాలలో 40 ఎకరాల స్థలముందని, మై హోం, ఎంఎస్ ల్యాబ్స్ అధినేతలు తదితరుల సహకారంతో విద్యార్థులకు అనేక సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. వచ్చే ఏడాది మార్చిలో 60వ ఏళ్ల ఉత్సవాలను మూడు రోజుల పాటు నిర్వహించడానికి చేయూత అందిస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా వేడుకలు నిర్వహిద్దామని, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణలను ఆహ్వానించి వారి సహకారం తీసుకుందామని పేర్కొన్నారు. కళాశాలను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బుర్రి వెంకట్రాంరెడ్డి, కెఎస్ రవికుమార్, పూర్వ విద్యార్థులు మనోహర్‌రెడ్డి, వినోద్‌కుమార్, ఉమేశ్ కుమార్, రాజేందర్‌రెడ్డి, ఇంతియాజ్ ఇసాక్, మెట్టుకాడి శ్రీనివాస్, అంజయ్య, ఫరూఖీ, పద్మావతి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

ఫాంరేటు	115-00
రిటైల్	137-00
డ్రెస్డ్	199-00
స్కిన్‌లెస్	226-00

EENADU
e Classifieds

BUSINESS SERVICES

REAL ESTATE

SAREES

మావద్ద కంచి, ఆరతి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, అన్ని రకముల పట్టు చీరలు & బెనారస్, కలకత్తా, సూరత్ ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. Hyd, మియాపూర్ ఆల్విన్ కాలనీ. ✆ 7396099834.

PERSONAL CLASSIFIEDS

LOST

Md.Yahya S/O Md. Isamiya H.No. 4-138/2/1, వినాయక నగర్ కాలనీ, అచ్చంపేటకు చెందిన పాస్‌పోర్ట్ నెం. E 7167832, తేది: 10-08-2024 రోజు ఇల్లు మార్చుతుండగా ఎక్కడో పడిపోయింది. దొరికిన వారు సంప్ర: 9440704786

FLAT FOR SALE

భూత్పూర్ రోడ్ క్రిష్టియన్ పల్లి, క్రీస్తుజ్యోతి దగ్గర శ్రీరామ కాలనీ ఎదురుగా కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌నందు 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. Ready to Occupy ✆ 8309991010, 9100998418

JOBS

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ✆ 91609 00024, 96404 00073.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ॥ 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. 9182260297.

Book Your 5 Lines Classified Advertisement for
B&W Rs. 335/- Only
Colour Rs. 395/- Only
GST 5% Extra
For further details Contact : Mahabubnagar
8008709794

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్ - లిస్టులో ఉంచే మరియు / లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell:8008709794
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell:8008001824

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా.. ఉ॥ 10 గం. నుంచి మ॥ 1 వరకు

మదనాపురం : 8074538150
వనపర్తి న్యూటౌన్ : 8008573864
అమరచింత : 9490237200
వీపనగండ్ల : 9121229043

సమస్య : వనపర్తి ఆర్డీవో కార్యాలయం నుంచి పీర్లగుట్ట వైపు వెళ్లే దారిలో కోర్టు ప్రహరీ పక్కన చెట్ల కొమ్మలు కొట్టి తరలించకుండా వదిలేశారు. చెత్త పోరుకుపోవడం వల్ల దోమల బెడద ఎక్కువైంది. చెత్త తొలగించి సమస్య పరిష్కరించాలి. **- శేఖర్, ఎన్టీఆర్‌కాలనీ వనపర్తి**

సమాధానం: కోర్టు ప్రహరీ వద్ద చెట్ల కొమ్మలు తొలగించి వేసిన విషయం మా దృష్టికి రాలేదు. సిబ్బంది చేత చెత్త తొలగించి సమస్య పరిష్కరిస్తాం.
- పూర్ణచందర్, కమిషనర్ పురపాలిక వనపర్తి

సమస్య : అమరచింత మండలంలోని పామిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ ఆవరణలో మూడేళ్ల కిందట చేపట్టిన మరుగుదొడ్డి పనులు అసంపూర్తిగా ఉన్నాయి. పశువులకు చికిత్స చేసే స్టాండ్ పెట్టి వదిలేశారు.
- రాములు, పామిరెడ్డిపల్లె

సమాధానం : పంచాయతీ ఆవరణలో చేపట్టిన మరుగుదొడ్డి పనులు పూర్తి చేయిస్తాం. పాలకవర్గం, సిబ్బందికి ఉపయోగంలోకి వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటాం.
- నర్సింహ్మయ్య, ఎంపీవో, అమరచింత

– న్యూస్‌టుడే, వనపర్తి న్యూటౌన్, అమరచింత

తెరపై ఈనాడు

శ్రీనివాస: **దేవర** వెంకటేశ్వర: **సత్యం సుందరం**
– న్యూస్‌టుడే, వనపర్తి న్యూటౌన్

ఉన్నత స్థాయికి ఎదగాలి

శ్రీరంగాపురం, న్యూస్‌టుడే : సైనిక్ పాఠశాల ఫలితాల్లో శ్రీరంగాపురానికి చెందిన ఠాగూర్ మణిపూర్ రాష్ట్రంలోని ఇంఫాల్‌లో సీటు సాధించారు. ఆ విద్యార్థికి శ్రీరంగాపురం అంబేడ్కర్ సంఘ సభ్యులు శాలువ కప్పి సన్మానించారు. బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సభ్యులు బుచ్చన్న, ఎల్లస్వామి, కురుమన్న, బీసన్న, మల్లికార్జున్, కురుమయ్య, రాజశేఖర్, సుమన్, నరేష్, ఆంజనేయులు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు కార్యాచరణ

ఆత్మకూరు, న్యూస్‌టుడే : ఆత్మకూరులో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు కార్యాచరణ ఖరారు చేశామని భారాస నేతలు హసీం, రాజ్‌కిరణ్, యూసుఫ్, కురుమూర్తి తదితరులు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ రోజుల నాటి నుంచి విగ్రహ ఏర్పాటుకు చేసిన యత్నాలు బెడిసికొట్టిన క్రమంలో పక్కా ప్రణాళికతో విగ్రహ ఆవిష్కరణ కమిటీని ఎన్నుకున్నామని, పట్టణంలోని ఉద్యమకారులతో మరో సమావేశం నిర్వహించి, భూమిపూజ కార్యక్రమాన్ని ఖరారు చేయనున్నామని వారు వివరించారు.

వసతిగృహాల్లో సమస్యల తిష్ఠ

పరిశీలన

సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు సమస్యలు వేధిస్తున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పరిసరాల్లో మురుగు నిలిచి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. కొన్ని చోట్ల కిటికీలకు తలుపుల్లేక దోమలు గదుల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఆదివారం రాత్రి ‘న్యూస్‌టుడే’ కొన్ని వసతిగృహాలను పరిశీలించింది. పరిశీలనలో విద్యార్థుల ఇబ్బందులు ఇలా..

కాలకృత్యాలు ఆరుబయటే..

పెబ్బేరు పట్టణం, న్యూస్‌టుడే : పెబ్బేరు బీసీ బాలుర వసతి గృహంలో 50 మంది విద్యార్థులకు 26 మంది దసరా పండగ కోసం ఇళ్లకు వెళ్లారు. మూడేళ్ల నుంచి శౌచాలయాలు లేక విద్యార్థులు ఆరుబయటకు వెళ్లాల్సి వస్తోంది. విరిగిన కిటికీ తలుపులతో దోమలు లోపలికి ప్రవేశిస్తున్నాయి. ఓ విద్యార్థి జ్వరంతో బాధపడుతూ కనిపించాడు. వార్డెన్ అమృత్ సాగర్‌ను వివరణ కోరగా ‘మూత్రశాలలు, శౌచాలయాలు లేక విద్యార్థులు కాలకృత్యాలకు బయటకు వెళ్తున్న మాట వాస్తవమేనని, వాటి మరమ్మతుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని’ తెలిపారు.


జ్వరంతో బాధపడుతున్న విద్యార్థి

రేకులషెడ్డులో నిర్వహణ

వనపర్తి న్యూటౌన్, న్యూస్‌టుడే : వనపర్తి పట్టణం నాగవరంలో బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని రేకులషెడ్డులో నిర్వహిస్తున్నారు. 157 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి సరిపడా పంకాలున్నప్పటికీ రేకుల షెడ్డు కావడంతో ఉక్కపోతతో సతమతమవుతున్నారు. అరకొర వసతులు వారిని వేధిస్తున్నాయి. ఆదివారం రాత్రి చికెన్ వండి పెట్టారు. ఆలస్యంగా వచ్చిన వారు రసంతోనే తినాల్సి వచ్చింది. విద్యార్థులు చదువుకుంటుండగా వసతిగృహ సంరక్షణాధికారి నరేందర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ విషయమై ‘న్యూస్‌టుడే’ ఆయనను వివరణ కోరగా.. ‘157 మంది విద్యార్థులకు కొందరు అనుమతితో ఇళ్లకు వెళ్లారని తెలిపారు. ఆదివారం 135 మంది మాత్రమే ఉన్నారు. వీరికి 16 కిలోల చికెన్ తెచ్చాం. భోజనానికి ఇద్దరు, ముగ్గురు విద్యార్థులు ఆలస్యంగా వచ్చారు. వసతిగృహంలో ఇబ్బందుల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా’మని పేర్కొన్నారు

ఆలస్యంగా వచ్చిన విద్యార్థికి చికెన్ రసమే దిక్కు

మిషన్ భగీరథ నీరేదీ?

శ్రీరంగాపురం, న్యూస్‌టుడే : శ్రీరంగాపురంలోని ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థులకు మిషన్ భగీరథ నీరు అందడం లేదు. ప్రస్తుతం బోరు ద్వారా వస్తున్న నీటిని శుద్ధి చేసుకుని తాగుతున్నారు. కొన్ని రోజుల కింద బోరు మరమ్మతులకు గురైనప్పుడు తాగునీటి ఇబ్బందులు పడ్డారు. వసతిగృహ ఆవరణలో మురుగు నిలుస్తోంది. మట్టి వేయించి మురుగు తొలగించాలని కొన్ని రోజుల కిందట ఉన్నతాధికారి ఆదేశించినా కార్యరూపం దాల్చలేదు. గదుల కిటికీల తలుపులు కొన్ని ఊడిపోయాయి. వాటికి అమర్చిన సన్న జాలికి చాలా చోట్ల రంధ్రాలు ఏర్పడటంతో దోమలు గదుల్లోకి వస్తున్నాయి. ఈ విషయంపై వార్డెన్ ఆంజనేయులు వివరణ కోరగా.. ‘కిటికీలకు తలుపులు, జాలీ అమర్చాలని ప్రతిపాదనలు పంపాం. ఎంపీడీవో మురుగు తొలగిస్తామన్నారు. మిషన్ భగీరథ నీటి సమస్య అధికారులు దృష్టికి తీసుకెళ్లానని’ పేర్కొన్నారు.

కిటికీ తలుపులు ఊడిపోవడంతో అడ్డంగా అట్ట ముక్కలు

రైతులను గందరగోళానికి గురిచేస్తున్న భారాస

ఖిల్లాగణపురం, న్యూస్‌టుడే: మండల భారాస నాయకులు రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు గంజాయి రమేశ్, నాయకులు ఆగారం ప్రకాశ్, రవినాయక్, మునగాల బాబు ఆరోపించారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో చేపట్టిన జలాశయాల నిర్మాణాల్లో భాగంగా ముంపు రైతులకు ఇచ్చిన పరిహారం కంటే ఖిల్లాగణపురం ముంపు రైతులకు ఎక్కువ డబ్బు ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. సమావేశంలో లక్ష్మారెడ్డి, శంకర్, వెంకటేశ్, రైతులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

పాన్‌గల్, న్యూస్‌టుడే : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే దోమలు వృద్ధిచెందవని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డా.చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంటిలో వస్తువులలో నీరు నిల్వ ఉండకూడా చూసుకోవాలని సూచించారు. వారంలో రెండు రోజుల పాటు డ్రైడే నిర్వహిస్తున్నామన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

గోపాల్‌పేట, న్యూస్‌టుడే : గోపాల్‌పేటకు చెందిన చెనగళ్ల మునిస్వామి, పొలికెపాడుకు చెందిన మిట్టకడప బాలమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి సత్యశీలారెడ్డి ద్వారా మృతుల కుటుంబాలకు రూ.5 వేలు చొప్పున పంపించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

వృద్ధులను గౌరవిద్దాం

శ్రీరంగాపురం, న్యూస్‌టుడే : జీవితాన్నిచ్చిన తల్లిదండ్రులను జీవితాంతం కష్టపెట్టకుండా చూసుకుందామని సాహితీ కళావేదిక అధ్యక్షుడు, రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు శంకర్‌గౌడ్ అన్నారు. వృద్ధుల వారోత్సవాల సందర్భంగా మండలంలోని తాటిపాముల అంబేడ్కర్ కాలనీలోని వృద్ధులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వృద్ధులను, పెద్దలను గౌరవించిన సమాజమే ఉన్నతంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన వెంకటయ్య, అంబేడ్కర్ కాలనీలో సొంత ఖర్చులతో నిర్మించిన రచ్చకట్టను ప్రారంభించారు. కార్యక్రమంలో బజారయ్య, కురుమూర్తి, సుధాకర్, బుచ్చన్ననాయుడు, కుర్మన్న, గోవిందు, స్వామి, రంజిత్, నాగరాజు రాములు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను సన్మానించిన సాహితీ కళావేదిక అధ్యక్షుడు శంకర్‌గౌడ్

నేటి నుంచి తిరుమల లడ్డూ అపవిత్రతపై నిరసనలు

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి లడ్డూ అపవిత్రతపై వీహెచ్‌పీ ఆధ్వర్యంలో సోమవారం నుంచి దశల వారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు వీహెచ్‌పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల వెంకన్న తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గణేశ్ ఉత్సవ సమితి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 30న అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. దుర్గావాహిని, మాతృశక్తి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో దుర్గామాతను నెలకొల్పాలన్నారు. జిల్లా అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి మాట్లాడుతూ సోమవారం మహబూబ్‌నగర్ పట్టణంలో నిర్వహించే నిరసన ర్యాలీలో హిందువులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వీహెచ్‌పీ ప్రతినిధులు నరేందర్, బి.శ్రీనివాస్, శ్రీధర్‌బాబు, హేమలత, లావణ్య, రఘునాథ్, విఘ్నేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీహెచ్‌పీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు చింతల వెంకన్న

మార్కెట్ అధ్యక్షురాలు ప్రమోదినిరెడ్డికి సన్మానం

పెబ్బేరు పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షురాలు ప్రమోదినిరెడ్డిని ఆదివారం హనుమాన్ బొలెరో అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యుగందర్‌రెడ్డి, నాగరాజుగౌడ్, లోకేష్ నాయక్, మక్బుల్, రాజు, శ్రీను, జమదగ్ని పాల్గొన్నారు.

‘కార్పొరేట్ వర్గాలకు కేంద్రం వత్తాసు’

వనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా పరిపాలన సాగిస్తోందని దీంతో సామాన్యుడు జీవనం సాగించే పరిస్థితులు లేకుండా పోతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు పుట్ట ఆంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఆపార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన భగత్‌సింగ్‌నగర్ శాఖ మహాసభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూడేళ్ల పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు పుట్ట ఆంజనేయులు

చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో పనిచేసే ఒప్పంద కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, వనపర్తి కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సోమవారం చేపట్టిన ధర్నాను కార్మికులు విజయవంతం చేయాలని పుట్ట ఆంజనేయులు ఓ ప్రకటనలో కోరారు.

క్రీడల పూర్వ వైభవానికి కృషి

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడల పూర్వ వైభవానికి అందరి సహకారంతో కృషి చేస్తానని ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్పీ వెంకటేశ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సీనియర్ ఒలింపిక్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో క్రీడా సమస్యలపై ఆయనకు పలు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఎన్పీ వెంకటేశ్ మాట్లాడుతూ గత పదేళ్లలో అప్పటి ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ క్రీడాకారుడు కావడంతో క్రీడలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి పుట్టి సురేశ్‌చందర్, సభ్యులు రమేశ్ చందర్, ప్రసాద్, దామోదర్‌రెడ్డి, నర్సింహులు, తిరుపతయ్య, రామాంజనేయులు, గురుస్వామి, రాంచందర్, బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు జాకెర్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రహదారి

వనపర్తి పట్టణం నుంచి మర్రికుంటకు వెళ్లే దారిలో ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి కోతకు గురై ప్రమాదకంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై వాహన చోదకులు ఏ మాత్రం ఆజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ రాకేశ్‌ను వివరణ కోరగా.. సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరైన వెంటనే మరమ్మతు చేసి సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, వనపర్తి న్యూటౌన్

నీరు విడుదల చేసేదెలా!



మండలంలోని కనిమెట్టలో గ్రామ పంచాయతీ వెనుక నీటి బాండాగారం వద్ద మిషన్ భగీరథ నీటిని ట్యాంక్ పైకి పంపించడానికి గేట్ వాల్వు ఏర్పాటు చేశారు. దాని చుట్టూ ముళ్లపొదలు పెరిగాయి. నీటి విడుదలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వాటిని తొలగించి సమస్య పరిష్కారించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పరిశీలించి తొలగిస్తామని పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, కొత్తకోట గ్రామీణం

వృథాను పట్టించుకోరా..?

నాగవరం పరిధిలోని పదో వార్డు విద్యానగర్‌లో పైపులైన్‌కు లీకేజీతో నీరు వృథా అవుతోంది. వారం రోజుల నుంచి రోడ్డు బురద మయం అవుతున్నా పుర అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోయారు. ఈ విషయమై పుర కమిషనర్ పూర్ణచందర్‌ను ‘న్యూస్‌టుడే’ వివరణ కోరగా వెంటనే పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, వనపర్తి పట్టణం

నియంత్రికను చుట్టేసిన తీగలు



పట్టణంలోని టీచర్స్ కాలనీ ఎదురుగా ఓ ఫంక్షన్ (సంఘం) హాలు వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రికను తీగ జాతి మొక్కలు చుట్టేశాయి. ప్రమాదాలు జరగముందే పిచ్చి మొక్కలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై పట్టణ విద్యుత్తు శాఖ ఏఈ రాజయ్య గౌడ్‌ను వివరణ కోరగా నియంత్రిక చుట్టూ ఉన్న తీగ జాతి మొక్కలను తొలగిస్తామని పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, వనపర్తి పట్టణం

వాహనం ఢీకొని ఒకరి దుర్మరణం

కొత్తకోట గ్రామీణం, న్యూస్‌టుడే : వంట పని ఆధారంగా కుటుంబాన్ని పోషించుకునే ఓ యువకుడిని రహదారి ప్రమాదంలో మృత్యువు కబలించింది. ఈ ఘటన ఆదివారం తెల్లవారుజామున జరిగింది. కొత్తకోట ఎస్సై మంజునాథ రెడ్డి కథనం ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన హసన్ వంట మాస్టర్‌గా పని చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో ఓ శుభకార్యంలో వంట చేసేందుకు ఒప్పందం చేసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన 12 మందితో కలిసి మినీ బస్సులో శనివారం రాత్రి 10 గంటల తరువాత కర్నూలుకు బయల్దేరారు. కొత్తకోట వద్దకు రాగానే 44వ నంబరు జాతీయ రహదారిపై వీరు ప్రయాణిస్తున్న బస్సు టైర్ పగిలిపోయింది. బస్సు నుంచి కొందరు దిగి టైరు మార్చేందుకు ప్రయత్నిస్తుండగా హైదరాబాద్ నుంచి కర్నూలు వైపు వెళ్తున్న డీసీఎం వేగంగా వచ్చి టైరు మారుస్తున్న వారితో పాటు మినీ బస్సును బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో హైదరాబాద్ చాంద్రయాణగుట్ట హఫీజ్‌బాబానగర్ కాలనీకి చెందిన ముస్తఫా (33) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. శరీరం రెండు భాగాలుగా విడిపోయింది. పక్కనే ఉన్న మహ్మద్ అజీమ్, రవినాయక్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. హసన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ముస్తఫాకు భార్య తస్లీమాబేగం, ముగ్గురు కుమారులున్నట్లు బాధిత బంధువులు తెలిపారు.

ముస్తఫా

ఉద్దెరకు కేక్ ఇవ్వలేదని దాడి

అమరచింత, న్యూస్‌టుడే : పట్టణంలోని రాజీవ్ కూడలిలో ఎంసీ బేకరి యజమాని కేక్ ఉద్దెరకు ఇవ్వలేదని అతనిపై దాడికి పాల్పడిన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. స్థానికుల, బాధితుల కథనం ప్రకారం వివరాలు.. కేరళ రాష్ట్రానికి చెందిన రైస్ పట్టణంలో బేకరి నిర్వహిస్తున్నారు. పట్టణానికి చెందిన ఓ యువకుడు బేకరి వద్దకు వచ్చి కేక్ కావాలని తీసుకున్నాడు. డబ్బులు ఇవ్వకుండా వెళ్తుండగా యజమాని డబ్బులివ్వాల్సిందిగా కోరారు. మళ్లీ వచ్చినప్పుడు ఇస్తానని యువకుడు చెప్పగా.. అందుకు రైస్ కేక్ పెట్టి వెళ్లమని చెప్పారు. ఆగ్రహంతో యువకుడు కేక్‌తో పాటు బన్నులు కిందకు వేశాడు. టేబుల్ విసిరి కొట్టాడు. విద్యుత్తు తీగలు ధ్వంసం చేశాడు. ఠాణాలో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

బూత్ స్థాయి నుంచి భాజపాను బలోపేతం చేద్దాం

పాన్‌గల్, న్యూస్‌టుడే : ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో 200 భాజపా సభ్యత్వాలు చేయించాలని నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు సూచించారు. ఆదివారం మండలంలోని శాగాపూర్ గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి హాజరైన ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి మంచి అవకాశం అన్నారు. కార్యక్రమంలో నాయకులు అన్వేశ్, ముంత వెంకటేశ్, ప్రవీణ్‌కుమార్, రమేశ్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో నాగర్‌కర్నూల్ జిల్లా భాజపా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు

వనపర్తిగ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని సవాయిగూడెం గ్రామంలో ఆదివారం భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ బూత్ నాయకులతో కలిసి భాజపా నాయకుడు వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, రాకాసి అరవింద్‌రెడ్డి, మహేశ్, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అమరచింత, న్యూస్‌టుడే : ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చవద్దని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు మేర్వరాజు, పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని రాంనగర్, బోయవీధి, రవీంద్రనగర్‌లో భాజపా సభ్యత్వ నమోదును ప్రారంభించి వారు మాట్లాడారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకున్న వారికి పత్యామ్నాయంగా ఇళ్లు కేటాయించాలని, అక్రమ నిర్మాణాలకు సహకరించిన వారిని శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో భాజపా నాయకులు అనిల్, శ్రీను, రాకేశ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే 59 కులాలకు న్యాయం

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్) న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణతో 59 కులాలకు న్యాయం చేకూరుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కావలి కృష్ణయ్య అన్నారు. ఆదివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రత్యేక కమిటీ నియమించడాన్ని తాము స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలను యూనిట్‌గా తీసుకుని జనాభా దామాషా ప్రకారంగా ఎస్సీలను వర్గీకరిస్తే విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బోయపల్లి ఆంజనేయులు, కృష్ణయ్య, శ్రీనివాసులు, వెంకన్న పాల్గొన్నారు.

‘పట్టాలిస్తామని మోసం’

ఖిల్లాగణపురం, న్యూస్‌టుడే: ఐదు తరాలుగా సాగు చేసుకుంటున్న గిరిజన భూములకు పట్టాలు చేయించడం ఎమ్మెల్యే మేఘారెడ్డికే సాధ్యమవుతుందని వెనికితండా మాజీ సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రవినాయక్‌లు అన్నారు. ఆదివారం వెనికితండాలో విలేకరులతో మాట్లాడారు. గతంలో భారాస నాయకులు పట్టాలు చేయిస్తామని చెప్పి ఓట్లు దండుకున్నారని విమర్శించారు. వెనికితాండ, మేడిభావి తండా, ముందరి తండా, కర్నెతండాతో పాటు పలు తండాల్లోని భూములలో సాగులో ఉన్న రైతులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు.

1న సీతారాం ఏచూరి సంస్మరణ సభ

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే: సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత సీతారాం ఏచూరి సంస్మరణ సభ అక్టోబరు 1న అంబేడ్కర్ కళాభవన్‌లో నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎన్.కురుమూర్తి ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ పి.మధు, మాజీ ఎమ్మెల్సీ చెరుకుపల్లి సీతారాములు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

రాళ్ల దారిలో రాకపోకలెలా?

వనపర్తి జిల్లా అమరచింత మండలం మస్తీపూర్ గ్రామంలోనిది ఈ రహదారి. మక్తల్, నారాయణపేట, గద్వాల, రాయచూరుతో పాటు పలు మండల కేంద్రాలకు ప్రజలు ఈ మార్గం గుండానే నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అలాంటి ప్రధాన రహదారి అభివృద్ధికి ఆమడదూరంగా మారింది. పెద్ద బండరాళ్లతో నిండిన ఎగుడు దిగుడు రోడ్డుతో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికార యంత్రాంగం త్వరితగతిన మరమ్మతులు చేపట్టి రోడ్డును బాగుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

– ఈనాడు, మహబూబ్‌నగర్

అవోపా జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాసులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే : జిల్లా అవోపా అధ్యక్షుడిగా ఆత్మకూరు పట్టణానికి చెందిన దోమ శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహబూబ్‌నగర్‌లోని వాసవి వసతి గృహంలో ఆదివారం జరిగిన సమావేశంలో దోమ శ్రీనివాసులును సభ్యులు ఎన్నుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తితో కొనసాగుతున్న ఈయన ఎన్నికల పట్ల ఆత్మకూరు పట్టణ అవోపా నాయకులు సహదేవుడు, రవికుమార్, సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, సూరంపల్లి నవీన్, శ్రీధర్‌గుప్త తదితరులు అభినందనలు తెలిపారు.

తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎంపిక

ఏదుల(గోపాల్‌పేట), న్యూస్‌టుడే : కొత్తగా ఏర్పడిన ఏదుల మండలానికి తపస్ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసింది. ఆదివారం వనపర్తి జిల్లా కార్యాలయ సమావేశంలో అధ్యక్షుడిగా విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వినయ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దసరా పండగ తర్వాత పూర్తిస్థాయి కార్యవర్గాన్ని నియమిస్తామని జిల్లా అధ్యక్షుడు వేముల అమరెందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి విష్ణువర్దన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

పీఆర్టీయూటీఎస్ నూతన కార్యవర్గం

పెబ్బేరు పట్టణం, న్యూస్‌టుడే : పెబ్బేరు పట్టణంలో పీఆర్టీయూటీఎస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఎన్నికల ప్రతినిధి రామచంద్రుడు ఆధ్వర్యంలో ఆదివారం మండల పీఆర్టీయూటీఎస్ నూతన కమిటీని ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా దాసరి చిన్నరాములు, కార్యదర్శిగా దుర్గప్రసాద్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు వరప్రసాద్‌రావు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శివశంకర్ యాదవ్, ఉపాధ్యక్షుడు కృష్ణయ్య గౌడ్, శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ నాయుడు, దొడ్ల దయానంద్, మహేష్. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబసభ్యులకు మహిళ అప్పగింత

పెద్దమందడి (వనపర్తి న్యూటౌన్), న్యూస్‌టుడే: మతిస్థిమితం కోల్పోయి వనపర్తిలో తిరుగుతున్న ఓ మహిళను సఖి సిబ్బంది కవిత, అంజనమ్మ చేరదీసి వివరాలు కనుక్కొని ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు. పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన ఈమెను పెద్దమందడి ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యమందించారు. అనంతరం గ్రామానికి తీసుకెళ్లి ఇంటి వద్ద కుటుంబసభ్యులను అప్పగించారు.

అంబులెన్స్‌లో ప్రసవం

పాన్‌గల్, న్యూస్‌టుడే : పురిటి నొప్పులతో బాధపడుతున్న మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన గర్భిణి శిరీషను కాన్పు నిమిత్తం వనపర్తి ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు ఈఎంటీ శశికుమార్, పైలట్ మహేశ్ తెలిపారు. అనంతరం తల్లీ, బిడ్డను వనపర్తి ఎంసీహెచ్ ఆసుపత్రిలో చేర్పించినట్లు పేర్కొన్నారు.

(c) eenadu